ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 227

గురువారం 20 ఫిబ్రవరి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD



# సుదర్శన యాగంతో మహాకుంభ సంప్రోక్షణకు శ్రీకారం

మహాకుంభాభిషేక సంప్రోక్షణ పర్వాలు షురూ...!!

స్వస్తివాచనం, పుణ్యాహావచనంతో మొదలైన కుంభ సంప్రోక్షణ పూజలు

బుధవారం నుండి 23 వరకు 'పంచకుండాత్మక సుదర్శన నారసింహ యాగం'

23న దివ్యవిమాన స్వర్ణగోపురానికి 'మహాకుంభ సంప్రోక్షణ



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనారసింహుడి దివ్యవిమాన స్వర్ణగోపుర కుంభ సంప్రోక్షణ మహాక్రతువు బుధవారం ప్రారంభమైంది. వానమామలై పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి నిర్ణయించిన ముహూర్తం ప్రకారం సప్తాహ్నిక 'పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ' మహోత్సవాలకు ఆలయ అర్చకులు శ్రీకారం చుట్టారు. మహాకుంభ సంప్రోక్షణ పూజల్లో భాగంగా యాగశాలలో 'పంచకుండాత్మక సుదర్శన యాగం'తో స్వర్ణగోపుర ఉద్ఘాటన పర్వాలకు తెరలేచింది.

### స్వస్తివాచనంతో 'పంచకుండాత్మక సుదర్శన యాగం' ప్రారంభం

ఆలయంలో స్వామివారికి నిత్య ఆరాధనల అనంతరం మహాకుంభ సంప్రోక్షణ పూజల్లో భాగంగా.. స్వయంభూ నరసింహస్వామి కొలువై ఉన్న గర్భగుడిలో 'భగవత్ ఆజ్ఞ' తీసుకుని.. పాంచరాత్ర ఆగమ శాస్త్రం పద్ధతుల్లో ఉదయం 7:45 గంటలకు ప్రధానాలయ ముఖ మంటపంలో అర్చకులు స్వస్తివాచనంతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం లక్ష్మీసమేత నారసింహుడిని ప్రత్యేక అలంకారంలో ప్రధానాలయం నుండి యాగశాల వరకు తిరువీధి సేవ చేపట్టి.. ప్రధానాలయ ఈశాన్య దిశలో ఏర్పాటు చేసిన యాగశాల ప్రవేశం గావించారు. వానమామలై రామానుజ జీయర్ స్వామి స్వీయపర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు నల్లంథీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాందూరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు.





## ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ ఘనంగా నివాళి

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.




# వందశాతం మళ్లీ మనదే అధికారం

## అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ

బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్

తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ

మిగతా 2 లో

## ఏప్రిల్ 27న బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ




ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం

ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కెటిఆర్

02

## కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుంది

బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు : ఎంపీ ఈటల రాజేందర్



కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని

మిగతా 2 లో



## ఎల్ఆర్ఎస్‌పై కీలక నిర్ణయం..

నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి అవకాశం

.. వివరాలు 2లో




## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే

.. వివరాలు 2లో

## భర్తకు సేవ చేయాల్సి వస్తుందని...

అల్లుడితో కలిసి హత్య చేసిన భార్య

సహజ మరణంగా చిత్రీకరణ..

మృతదేహంపై గుర్తులతో అనుమానం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

.. వివరాలు 3లో

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

ఎపి, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు



02

## రైతులకు కేంద్రం శుభవార్త



### 24న పిఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి. ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు.



03

## కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

భారీగా తరలివస్తున్న భక్తులతో జనసంద్రం

అయోధ్య రామాలయ పనులకు తీవ్ర అంతరాయం

ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం 20
ఫిబ్రవరి 2025





# వందశాతం మళ్లీ మనదే అధికారం

మొదటి పేజీ తరువాయి

నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి. 'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా



బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్టాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ ఘనంగా నివాళి



**హైదరాబాద్,ఫిబ్రవరి19 :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

# ఏప్రిల్ 27న బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

### ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం

### ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం.




భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

# ప్రయాణికులకు శుభవార్త

### హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

**హైదరాబాద్,ఫిబ్రవరి19 :** ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌పై కీలక నిర్ణయం..

### నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి అవకాశం



హైదరాబాద్, ఫిబ్రవరి 19 : అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్. (లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్‌ఆర్‌ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ప్లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి ప్రభుత్వానికి 25.67 లక్షల దరఖాస్తులు అందాయి. ఇందులో ప్లాట్లకు సంబంధించినవి 25.53 లక్షల దరఖాస్తులు కాగా, లేఅవుట్ల దరఖాస్తులు 0.13 లక్షలు ఉన్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుంది

మొదటి పేజీ తరువాయి



విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫీల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గ్రీన్ ఫీల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఈటల విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని హితవు చెప్పారు ఎంపీ. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని ఎంపీ ఈటల ప్రకటించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని ఈటల స్పష్టం చేశారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారాయన. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా? అని ఎంపీ ప్రశ్నించారు. తమిళనాడులో చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

### కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే




హైదరాబాద్, ఫిబ్రవరి 19 : ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావు, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్ధార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

# వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

### ఎపి, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ఃూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.



# పగటి కలలుకంటున్న గులాబీ నేత

మొదటి పేజీ తరువాయి

భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్టాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
20 ఫిబ్రవరి
2025



# మహాకుంభాభిషేక సంప్రోక్షణ పర్వాలు షురూ...!!

## స్వస్తివాచనం, పుణ్యాహవచనంతో మొదలైన కుంభ సంప్రోక్షణ పూజలు

## బుధవారం నుండి 23 వరకు 'పంచకుండాత్మక సుదర్శన నారసింహ యాగం'

## 23న దివ్యవిమాన స్వర్ణగోపురానికి 'మహాకుంభ సంప్రోక్షణ

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో బుధవారం పాంచరాత్రాగమ శాస్త్రానుసారం ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు స్వస్తి వాచనము,పుణ్యాహవచనం, విష్వక్సేనపూజ నిర్వహించారు. రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన రిత్విక్ వరణం, అగ్నిప్రతిష్ఠ, అఖండ దీపారాధన, సద్యాంకురార్పణ, ద్వారతోరణ ధ్వజకుంభారాధన, మూలమంత్ర, మూర్తిమంత్ర హోమ పూజలతో పంచకుండాత్మక సుదర్శన యాగానికి శ్రీకారం చుట్టారు. 108 మంది పారాయణీకులు, రుత్వికులు, వేదపండితులు పాల్గొనగా.. పారాయణీకుల పారాయణాలు, వేదపండితుల వేదపారాయణాల మధ్య సప్తాహ్నిక పంచకుండాత్మక సుదర్శన యాగం మొదలైంది. బుధవారం మొదలైన సుదర్శన యాగం ఈ నెల 23 వరకు ఐదు రోజుల పాటు వైభవోపేతంగా జరగనుంది. 23న ఉదయం 11:45 గంటలకు మహాకుంభ సంప్రోక్షణ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ దివ్యవిమాన స్వర్ణగోపుర ఉద్ఘాటన చేసి స్వర్ణగోపురాన్ని స్వామివారికి అంకితం చేయనున్నారు.









### వైభవంగా 'యాగశాల' ప్రవేశం

పంచకుండాత్మక సుదర్శన యాగం నిర్వహించడం కోసం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రధానాలయం నుండి యాగశాల ప్లేస్ కు తీసుకువచ్చిన అర్చకులు.. యాగశాల ప్రవేశాన్ని వైభవంగా నిర్వహించారు. మృత్సంగ్రహణం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, కుంభ స్థాపన పూజలను ఘనంగా నిర్వహించారు. పంచకుండాత్మక సుదర్శన యాగం కోసం ఏర్పాటు చేసిన యాగశాలకు నలువైపులా నాలుగు ద్వారాలు ఏర్పాటు చేశారు. ఐదు కుండలాలతో జరిపే సుదర్శన యాగం కోసం ఐదు యజ్ఞకుండాలు ఏర్పాటు చేశారు. 'వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుధ్, మహాలక్ష్మి' పేర్లతో ఐదు కుండలాలను ఏర్పాటు చేశారు. యాగశాలలో తూర్పు వైపున చతురస్ర ఆకారంలో వాసుదేవ కుండలం, దక్షిణం వైపున ధనస్సు ఆకారంలో సంకర్షణ కుండలం, పశ్చిమం వైపున వృత్తం ఆకారంలో ప్రద్యుమ్న కుండలం, ఉత్తరం వైపున త్రికోణాకారంలో అనిరుధ కుండలం ఏర్పాటు చేశారు. ఇక ఈశాన్యంలో అష్టదళపద్మాల ఆకారంలో మహాలక్ష్మి కుండలం ఏర్పాటు చేసి పంచకుండాత్మక సుదర్శన యాగం షురూ చేశారు.





### శాస్త్రోక్తంగా 'జలాధివాసం'

స్వర్ణగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలలో భాగంగా సాయంత్రం 6 గంటలకు యాగశాలలో సామూహిక శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం, ద్వారాది కుంభార్చన, బింబ, కుంభ, మండల, అగ్ని ఆరాధన, మూలమంత్ర, మూర్తిమంత్ర హోమాలు, చతుస్థానార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ శిఖరాలపై అలంకరించే బంగారు కలశాలకు 'జలాధివాసం' ఉత్సవాన్ని చేపట్టారు. ఆగమ పద్దతులను పాటిస్తూ.. రుత్వికుల జపాలు, వేదమంత్రాల ద్వారా జలాలను మంత్రమయం చేసి.. ఆ జలాలలో నూతనంగా ప్రతిష్టించే అన్నిరకాల కలశాలను వేంచేపించి(నీటిలో ముంచడం) 'జలాధివాసం' నిర్వహించారు. జలాధివాసంలో కలశాలను అధిష్టింపజేయడం ద్వారా.. కలశాలకు ఉన్న సర్వదోషాలు తొలగి పవిత్రత చేకూరుతుందని అర్చకులు తెలిపారు. జలాధివాస కలశాలను విశేష ద్రవ్యాలతో అర్చించి, మర్నాడు మరో ఉత్సవం ద్వారా.. కలశాల ప్రభావాన్ని మరింత శక్తివంతం చేయనున్నారు. జలాధివాసం అనంతరం యాగశాలలో నిత్య పూర్ణాహుతి నిర్వహించి స్వామివారి తిరువీధి సేవ చేపట్టారు.

### కుంభ సంప్రోక్షణ పూజల్లో నేటి పర్వాలు

మహాకుంభ సంప్రోక్షణ పూజల్లో భాగంగా గురువారం తిరువీధి సేవ, వేద ఇతిహాసాది పురాణ స్తోత్ర పారాయణం, హవనాలు, నిత్య పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పం, శాత్తుమరై.. సాయంత్రం వారుణానువాక హోమం, ఛాయాధివాసం, తిరువీధి సేవ, నివేదన, తీర్థప్రసాదగోష్టి పూజలు చేపట్టనున్నారు.













ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
20 ఫిబ్రవరి
2025



# యాదగిరిగుట్టలో వైభవంగా సామూహిక 'గిరిప్రదక్షిణ'





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా.. బుధవారం దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 5:30 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద నారసింహుడి పాదాలకు ఆలయ ఈవో భాస్కర్ రావు ప్రత్యేక పూజలు చేసి గిరిప్రదక్షిణ ఆరంభించారు. భక్తులు కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్లు కాలినడకన ప్రదక్షిణలు చేశారు. అనంతరం కొండపైకి చేరుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గిరిప్రదక్షిణ చేసిన భక్తులకు దేవస్థాన ఆఫీసర్లు ప్రత్యేక దర్శనం సదుపాయం కల్పించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

**ఆలయంలో స్వాతినక్షత్ర పూజలు**

లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయంలో స్వామివారికి నిత్య కైంకర్యాలు ముగిసిన అనంతరం.. అష్టోత్తర శతఘటాభిషేకం చేపట్టారు. ప్రధానాలయ ముఖ మంటపంలో 108 కలశాలను వరుస క్రమంలో పేర్చి అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలశాలలో మంత్రపూరితమైన జలంతో లక్ష్మీనారసింహులను అభిషేకించారు.



# 23న మహాకుంభాభిషేకానికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి

## సీఎం రాక సందర్భంగా భద్రతపై అధికారులతో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ రివ్యూ

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దివ్యవిమాన స్వర్ణగోపుర కుంభాభిషేక మహోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 23న నిర్వహించే మహాకుంభ సంప్రోక్షణలో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టకు రానున్నట్లు దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం యాదగిరిగుట్టకు వచ్చిన ఆమె.. సీఎం రాక, ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లపై కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కర్ రావుతో కలిసి అధికారులతో రివ్యూ నిర్వహించారు. హెలిప్యాడ్ సహా పలు ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా రివ్యూలో అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం, అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు రానున్న నేపథ్యంలో.. భద్రతాపరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని ఆదేశించారు. వీఐపీలు, వీవీఐపీల రాకను దృష్టిలో పెట్టుకుని ప్రొటోకాల్ సమస్యలు ఉత్పన్నం కాకుండా, అలాగే సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ, నిఘా పెట్టాలని సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న కారణంగా.. అందుకనుగుణంగా మౌలిక సదుపాయాలు, సక్రమంగా క్యూలైన్ల నిర్వహణతో



పాటు శానిటేషన్, ఆలయ పరిసరాల పరిశుభ్రత, వాష్ రూమ్స్, టాయిలెట్స్, తాగునీటి కల్పనపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని సూచించారు. ఎమర్జెన్సీ సేవలైన మెడికల్ క్యాంపులు, అత్యవసర మందులతో పాటు సీపీఆర్ చేసే డాక్టర్లు అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను నడపాలని, ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు జనరేటర్లను అందుబాటులో పెట్టుకోవాలని సంబంధిత ఆఫీసర్లను ఆదేశించారు. 23న సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే స్వర్ణగోపుర మహాకుంభ సంప్రోక్షణను వైభవంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ అధికారి సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ, జెడ్పీ సీఈవో శోభారాణి, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఏసీపీ రమేష్ కుమార్, తహశీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గుట్టలో ర్యాలీ

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా యాదగిరిగుట్టలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్త గుండ్లపల్లి నుండి ప్రధాన వీధుల గుండా పాత గుండ్లపల్లి వరకు ర్యాలీ చేపట్టారు. దాదాపుగా 200 బైకులతో బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, పలు హిందూ సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ.. హిందూ ధర్మ రక్షణ కోసం చత్రపతి శివాజీ చేసిన పోరాటం వెలకట్టలేనిదని, ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. శివాజీ పోరాట జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని హిందూ ధర్మం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవుల సాయికుమార్, బజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడు కంసాని హరీష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, నాయకులు దూసరి ప్రవీణ్, నారా భానుచందర్, వెలిశాల మహేష్, నరేష్, సురేష్, ఉపేందర్ రెడ్డి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.



# టీచర్‌గా మారిన జనగామ కలెక్టర్

## గణితం, విజ్ఞాన శాస్త్రంపై పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ,ఫిబ్రవరి 19: (రోమింగ్ న్యూస్) బుధవారం జనగామ జిల్లా కలెక్టర్ జిల్లాలోని పాఠశాలలను హాస్టల్లను సందర్శిస్తూ, విద్యార్థులకు లభిస్తున్న వసతులు భోజన సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ విద్యార్థులతో మమేకమయ్యారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని పేర్కొంటూ విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగిస్తూ అనేక విషయాలు బోధించారు.

అనంతరం ఐదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. టేబుల్స్ ఎంతమందికి వస్తాయి? పలు విద్యార్థులను 9, 11,12, 13, 14వ టేబుల్ ను అప్పజెపాలని అడుగగా.. వారు సరిగ్గా చెప్పడంతో ఎంతగానో సంతోషించి, అభినందించారు. కొంతమంది విద్యార్థులు తడబడటంతో నిరంతరం టేబుల్స్ ను సాధన చేయాలని, చక్కగా చదువుకోవాలని సూచించారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతుల్లోని విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. ఈ నేపథ్యంలో మాక్ టెస్టులో ఎన్ని మార్కులు వచ్చాయని? పది ఫలితాల్లో 500, 540కి పైగా మార్కులు ఎంతమంది సాధిస్తారు? విజయోస్తు స్టడీ మెటీరియల్ ను ప్రతిరోజూ సాధన చేసి, మార్చ్ చివరికల్లా పూర్తిచేయాలని సూచించారు. గణితంలోని సెట్స్, ట్రిగనామెట్రీ, మెన్సురేషన్, రియల్ నంబర్స్, లీనియర్ ఈక్వేషన్స్, జామెట్రీ, పాలినామియల్స్, వంటి తదితర అంశాలపై, అలాగే విజ్ఞాన శాస్త్రం సబ్జెక్టులోని రసాయన శాస్త్రంలోని పలు అంశాలపై గురువుగా మారి, సైన్ టీటా, కాస్ టీటా, కొసిక్ టీటా టేబుల్ ను, మిగతా అంశాలను వారికి క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా బోధించారు.

ఈ క్రమంలో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తూనే.. ఎలాంటి ఒత్తిడికి గురవ్వకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున ప్రత్యేక తరగతుల్లో సబ్జెక్టుల వారీగా సాధన చేయించి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా సన్నద్ధమవ్వాలని, విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడిని దరిచేరనివ్వొద్దని, పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఈ మేరకు విద్యార్థుల్లో ఉత్తేజాన్ని, ఆత్మవిశ్వాసాన్ని మరింతగా నింపారు. విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

### జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

***జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్***

" ఐఏఎస్.. అంటే నిత్యం బిజీ, పని ఒత్తిడి.. జిల్లా పాలనలో క్షణం తీరిక లేకుండా గడుపుతుంటారు. అటువంటి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సరదాగా విద్యార్థులతో మమేకమై తానూ ఓ విద్యార్థి లాగా మారి వారి బాగోగులు, విద్యాబుద్ధులు, తీసుకునే ఆహారం గురించి ముచ్చటిస్తూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. ఓ గురువు లాగా వారి విద్యా సామర్థ్యాలను పరీక్షిస్తూ.. బోధనా పాఠాలే కాకుండా జీవిత పాఠాలను, ఉన్నత విలువలను కూడా తెలియజేస్తూ వారిని మరింతగా ప్రోత్సహిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ సంభాషలాడుతూ.. రాత్రి బస చేసి నిద్రించారు."

బుధవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మండలంలోని మహాత్మా జ్యోతిభా పూలే బాలుర పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించగా, ముందుగా ప్రిన్సిపాల్ కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించగా, విద్యార్థులు మార్చ్ పాస్ట్ తో కలెక్టర్ ను ఘనంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వంట సరుకుల నిల్వ గదిని, వంట గదిని తనిఖీ చేసి, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను నిశితంగా పరిశీలించి, పలు వివరాలపై ఆరా తీశారు.

ఆహారం సరిపోతుందదా? మధ్యాహ్నం ఏం పెట్టారు? సరిపడా భోజనం ఇస్తున్నారా? మాంసాహారం ఏ ఏ రోజుల్లో పెడుతున్నారు? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? వంటి విషయాలను ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న ఆహార భద్రత కమిటీ లీడర్ లు అయిన అజయ్, గణేష్ విద్యార్థులను అడుగగా..

వాటికి వారు సమాధానమిస్తూ.. ఆహారం సరిపోతుంది. సరిపడా భోజనం ఇస్తున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.

అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం చేస్తూ కూడా ఆహార నాణ్యత ఎలా ఉందని? జీవితంలో మీ లక్ష్యం ఏమిటి? భవిష్యత్తులో ఏ లక్ష్యాన్ని చేధించాలనుకుంటున్నారు? జ్వరం వస్తే ఎవరు చూసుకుంటారు? నీటి సమస్య, విద్యుత్ సరఫరా? వంటి యోగక్షేమాలు, జీవిత లక్ష్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ ముచ్చటించారు.

ఈ విధంగా కలెక్టర్ తో పాటు ఆయన ఆదేశాల మేరకు జనగామ జాయింట్ కలెక్టర్లు విద్యాశాఖ అధికారులు ఇతర మండల స్థాయి అధికారులు కూడా బుధవారం దినమంతా విద్యాసంస్థల్లో విజిట్ చేస్తూ విద్యార్థులతో పాటు భోజనం చేస్తూ వారికి అన్ని విషయాలు బోధిస్తూ రాత్రిపూట వారితోనే నిద్రపోవడం జరిగింది.

ఇది రాష్ట్ర వ్యాప్తంగా బహుశా తొలిసారిగా జనగామలో ఇలా ఒకేసారి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ తో పాటు అధికారులంతా విద్యార్థులతో కలిసి హాస్టల్లో భోజనాలు చేయడం నిద్రపోవడం జరిగినట్టు పలువురు అధికారులు తెలిపారు





# కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

**అయోధ్య,ఫిబ్రవరి 19 :** మహాకుంభమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నరగాల్లో వాహన రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయి. కుంభమేళా తిరుగు ప్రయాణంలో భక్తులు అయోధ్య, వారణాసిలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామమందిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు 25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు. అయోధ్యలోని రామ జన్మభూమి సముదాయంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులపై నృపేంద్ర మిశ్రా నేతృత్వంలో రెండు రోజులుగా సమావేశాలు జరుగుతున్నాయి. నిన్న(మంగళవారం) మె?దటి రోజు జరిగిన సమావేశంలో ఆలయానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నృపేంద్ర తెలిపారు. ఆయన నిర్మాణాలు పరిశీలించామని, అలాగే కొన్ని కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహాకుంభమేళా సందర్భంగా అయోధ్య బాల రాముడి దర్శనార్థం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన, నిష్క్రమణ ద్వారాలను విస్తరించాలని ప్రణాళికలు రూపొందించినట్లు నృపేంద్ర తెలిపారు. దీనికి సంబంధించి నిర్మాణ కమిటీలోని ముఖ్య సభ్యులందరూ నేడు ఆలయాన్ని పరిశీలించి చర్యలు చేపడతారని చెప్పారు. అలాగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో భక్తుల బూట్లు, చెప్పులు ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రామ జన్మభూమి సముదాయంలోని 11వ నంబర్ గేట్ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, అయితే భక్తుల తాకిడి వల్ల గేట్ నంబర్ 3 పనుల పూర్తి ప్రస్తుతం సాధ్యం కాదని చెప్పారు. అయితే ప్రస్తుతం మహాకుంభమేళాకు భక్తుల తాకిడి కొంతమేర తగ్గినందున ఇప్పటికే సిద్ధం చేసిన తులసీదాస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు నృపేంద్ర తెలిపారు. మరోవైపు జూన్ నాటికి ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని, సెప్టెంబర్ నాటికి ప్రాకార నిర్మాణం పూర్తవుతుందని నిపేంద్ర వెల్లడించారు. కాగా, నేడు జరిగే సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది

# భర్తకు సేవ చేయాల్సి వస్తుందని... అల్లుడితో కలిసి హత్య చేసిన భార్య

**సహజ మరణంగా చిత్రీకరణ.. మృతదేహంపై గుర్తులతో అనుమానం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : కొందరు చిన్నచిన్న కారణాలు తమకు ఇబ్బందులు కలుగుతాయనే భావనతో హత్యలకు పాల్పడి కటకటాలపాలవుతున్నారు... భర్త కష్ట కాలంలో ఉన్నప్పుడు అతనికి తోడుగా ఉండాల్సిన భార్య అతనికి సేవ చేయాల్సి వస్తుంది అని.. అల్లునితో కలసి హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. పైగా దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. కానీ అతని మెడపై కమిలిపోయిన గాయాలు ఉండటంతో.. మృతుడి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. కాగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట (మం) బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య (45), శివ్వమ్మలకు కూతురు లావణ్య, కొడుకు శివకుమార్ ఉన్నారు. కాగా వీరికి ఉన్న ఎకరన్నర అసైన్డ్ భూమిలో పంటలు పండకపోవడంతో, హైదరాబాద్ నగరానికి కూలీలుగా వలస వెళ్లారు. కాగా రోడ్డు ప్రమాదంలో కొడుకు చనిపోవడంతో తిరిగి మళ్లీ వారి స్వగ్రామానికి వచ్చారు. కూతురు లావణ్యను జూకల్‌కు చెందిన రమేశ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చారు. కాగా ఆశయ్య గ్రామంలోనే పశువులు కాస్తు ఉండేవాడు.. కాగా ఇటీవల వారికి ఉన్న పోలంలో బోరు వేసి, ఆ భూమిని వ్యవసాయనికి ఉపయోగంగా మార్చారు.. అయితే శని వారం పొలం పనులకు వెళ్లిన ఆశయ్య.. పొలం గట్టు పై నుంచి జారిపడగా, అతనికి తుంటి ఎముక విరిగింది..దీనితో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆశయ్యకు శస్త్ర చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఇంటికెళ్లిన తర్వాత వైద్య ఖర్చులు ఎలా భరించాలి అనుకున్నారో, అవిటితనంతో కుటుంబానికి భారమవుతాడని భావించారో, లేక రైతు బీమా కోసం ఆశ పడ్డారో తెలియదు కానీ అల్లుడు రమేష్‌తో కలిసి, శివ్వమ్మ నిద్రలో ఉన్న భర్త ఆశయ్య మెడకు తువ్వాలతో ఉరేసి హత్య చేసింది. పొద్దున లేవగానే ఆశయ్యది సహజ మరణంగా చిత్రీకరించారు. అయితే సోమవారం సాయంత్రం అంతిమయాత్ర జరుగుతుండగా ఆశయ్య మృతదేహాన్ని దింపుడు కల్లం వద్ద ఆపారు. ఆ సమయంలో మెడపై ఉన్న గుర్తులు చూసి మృతుడి సోదరికి అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచార మిచ్చారు. అక్కడకు చేరుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ శవాన్ని స్వాధీనం చేసుకొని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఢిల్లీ సీఎంపై వీడిన ఉత్కంఠ

## రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి

**ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం**

**ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం**

**నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం**

**ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :** ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి 8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్ఠానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఒకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..



**4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు**

**సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు**

వనపర్తి,ఫిబ్రవరి 19 : జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోడ్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు.

దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశు సంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

# ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

**పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న**

**వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :** ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మాననం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్త్‌ల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

**కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు**

**వీడియోను విడుదల చేసిన ఎలన్ మస్క్**

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

**అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య**



**సూర్యాపేట,ఫిబ్రవరి19 :** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు. బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# వీర శివాజీ వారసత్వాన్ని కొనసాగించాలి: గొట్టిపర్తి భాస్కర్

## విద్యార్థులకు ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ పిలుపు

## గుట్ట ఎస్.వీ.ఎన్ లో ఘనంగా వీర శివాజీ జయంతి మహోత్సవం

## సమాజ వికాసమే ఎస్.వీ.ఎన్ లక్ష్యం: డైరెక్టర్ వృతీక్

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 19 (రోమింగ్ న్యూస్):

ధైర్యానికి మారుపేరు, దేశ భక్తికి చిరునామాగా నిలిచిన వీర యోధుడు స్ఫూర్తి ప్రదాత చత్రపతి శివాజీని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన వీర శివాజీ జయంతి మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు, యువతకు స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్ అని చెప్పారు. ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా అమలు కాని పరిస్థితులలో సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొగలాయిలకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీర యోధుడు శివాజీ అని చెప్పారు. దేశం కోసం...ధర్మం కోసం ప్రాణాలను అర్పించిన మరాఠా యోధుడు మహారాజ్ శివాజీ వారసత్వాన్ని విద్యార్థులు పునికి పుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన ధైర్యం... స్ఫూర్తి... దక్షత సమస్త లోకానికి ముఖ్యంగా యువత, విద్యార్థులకు కలగాలని కోరుకుంతున్నట్టు చెప్పారు. ప్రస్తుతం సోషల్ మీడియా విప్లవంలో విద్యార్థులు నలిగిపోతున్నారని అన్నారు. విశృంఖల స్వేచ్ఛను అనుభవిస్తూ తామేమిటో ఏం చేయాలనే విషయాన్ని మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు జిజియాబాయ్ తన కుమారునికి ఉగ్గుపాలతో దేశభక్తిని నూరు పోసిందని చెప్పారు. ప్రస్తుతం తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో సరైన మార్గదర్శకత్వం వహించకపోవడం వల్ల సెల్ ఫోన్ లకు బానిసలుగా మారుతున్నారని చెప్పారు. దీనిని అరికట్టకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థుల్లో మనోవికాసం కొరబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ గొట్టిపర్తి మాధురి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పేరెంట్స్ బాధ్యత తీసుకొని వారిని నిత్యం ఆలనా.. పాలన చూసినట్లయితే వారిలో బాధ్యత పెరుగుతుందని చెప్పారు.

డైరెక్టర్ గొట్టిపర్తి వృత్తికి మాట్లాడుతూ భారతదేశము భిన్నత్వంలో ఏకత్వం సాధించి అగ్ర భాగాన పయనిస్తున్నదని, దీనికి విద్య కారణం అని చెప్పారు. విద్యా ఫలాలు అందరికీ అందడం కోసం ఎస్.వీ.ఎన్ తనదైన శైలిలో 30 ఏళ్లుగా చేస్తున్న కృషిని ఆయన వివరించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల కార్యక్రమం ప్రారంభమైన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదాహరించారు. సమాజ వికాసం... సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎస్.వీ.ఎన్ లో తమ పిల్లలను చేర్పించినట్లయితే విద్యార్థుల భవితవ్యం బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకు తానే చక్కటి ఉదాహరణగా పేర్కొన్నారు. ఇక్కడ చదువుకొని విదేశాల్లో చదువుకొని విద్యాసేవ చేయడానికి ఇక్కడ పునరంకితమైన విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వీర శివాజీ గొప్పతనాన్ని చాటుతూ ప్రసంగించారు.

























ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
20 ఫిబ్రవరి
2025



# తెలంగాణలో కుల గణన- సామాజిక న్యాయమా?

# రాజకీయ పన్నాగమా?

.... డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

సామాజిక ఆర్థిక కుల గణన (SECC) యొక్క అసలు ఉద్దేశం సమాజంలోని వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక స్థితిని అర్థం చేసుకోవడం. ఈ గణన ఆధారంగా ప్రభుత్వ విధానాలు రూపుదిద్దుకుని, సామాజిక న్యాయం అమలు కావాలి. కానీ, కాంగ్రెస్ పార్టీకి ఇది సామాజిక న్యాయ గణన కాదు, ఎన్నికల రణగణన చేయాలనే కుట్రలో భాగంగా చేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ కుల రాజకీయాలను ఓటు బ్యాంకు లెక్కన వాడుకుంది కానీ, ఎప్పటికీ బీసీలకు పూర్తి న్యాయం చేయలేదు. ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న కుల గణన నిజంగా బీసీలకు న్యాయం చేసే ప్రయత్నమా? లేకపోతే ముసుగు వేసుకున్న ఓట్ల రాజకీయమా? ఒక సారి విశ్లేషిస్తే అర్థమవుతుంది.

## నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు బీసీలను ఎలా మోసం చేసింది కాంగ్రెస్?

1. నెహ్రూ హయాంలో బీసీలకు మొండి చెయ్యి ?

డాక్టర్ అంబేద్కర్ కులవివక్ష భరించలేక, కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రి పదవి రాజీనామా చేసాడు.

1953లో కాకా కలెల్కర్ కమిషన్ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని సిఫార్సు చేసింది. కానీ నెహ్రూ దీన్ని పూర్తిగా కొట్టి వేసి, బీసీలకు కేవలం ఓట్ల కోసమే ఉపయోగించాడు.

2. ఇందిరా గాంధీ – బీసీలను పట్టించుకోని పాలన

బీసీలకు రిజర్వేషన్ల ఊసు కూడా చెప్పని ప్రధాని ఇందిరా గాంధీ.

42వ రాజ్యాంగ సవరణ (1976) ద్వారా "బీసీ" అనే వర్గాన్ని పూర్తిగా తొలగించి, వీరిని ఓబీసీ కింద నెట్టేసింది. బీసీ అనే పదాన్ని కూడా వినడానికి సహించని వ్యక్తి ఇందిరా గాంధీ.

3. రాజీవ్ గాంధీ – మండల్ కమిషన్ వ్యతిరేకత

మండల్ కమిషన్ (1979) బీసీలకు 27% రిజర్వేషన్లు సిఫార్సు చేసింది. కానీ రాజీవ్ గాంధీ ఈ నిర్ణయాన్ని, నిండు లోక సభలో గంట పదంగా "విభజనకరమైనది", విధ్వంసకర ప్రతిపాదన అని వ్యతిరేకించాడు. చివరకు వీపీ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు (1990) మండల్ కమిషన్ అమలైంది. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించింది.

4. సోనియా & రాహుల్ గాంధీ బీసీలకు మోసం

ఒక BC వ్యక్తిని ప్రధానిగా పెట్టిన చరిత్ర కాంగ్రెస్కు లేదు!

2011లో జరిగిన సామాజిక ఆర్థిక కుల గణన (SECC) ఫలితాలను బహిరంగపరచలేదు.

ఎందుకంటే, వాస్తవ గణాంకాలు కాంగ్రెస్ గేమ్ ప్లాన్ను తుడిచిపెట్టేస్తాయి అనే భయం. అదే విధానంగా ఆ గణన కూడా తెలంగాణ లో చేసినట్లు తప్పుల తడకలాగా చేసి బీసీలకు అన్యాయం చేసింది.

5. తెలంగాణలో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

- 50 ఏళ్ల పాలనలో ఒక్క BC వ్యక్తిని కూడా ముఖ్యమంత్రిగా చేయని కాంగ్రెస్, బీసీల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలూ వల్లించినట్లు ఉంటది. ?
- 2024 ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ (BC సబ్ ప్లాన్. 42% కాంట్రాక్టు రిజర్వేషన్లు) అని గొప్పగా ప్రగల్భాలు పలికి, ఎన్నికల తర్వాత బీసీలకు చిప్పచేతికి ఇచ్చారు.
- తెలంగాణలో బీసీ జనాభా 52%, కానీ మంత్రివర్గంలో కేవలం 16% (2 మందే). ఉన్న, మంత్రివర్గంలో మాత్రం కేవలం ఇద్దరు మాత్రమే.
- డాక్టర్ అంబేద్కర్ ఎందుకు రిజర్వేషన్లు తీసుకొచ్చారు?
- ఎందుకు ప్రతిపాదించారో తెలుసుకుందాం. అనాదిగా వస్తున్నా కుల వ్యవస్థ వలన ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలు
- సామజిక, విద్య రంగాలలో అత్యంత వెనకపడ్డారు కాబట్టి, వారికి న్యాయం చేయటానికి, చేయూత ఇవ్వటానికి ప్రవేశ పెట్టిన ఉద్దేశం. SC, ST, OBCలకు రిజర్వేషన్లు వెనుకబడిన వర్గాలకు మాత్రమే ఇచ్చారు.
- అంబేద్కర్ ఎప్పటికీ ముస్లింలు, క్రిస్టియన్లకు రిజర్వేషన్లను సమర్థించలేదు. ఎందుకంటే ఈ
- మతాల్లో కులం లేదని చెబుతారు. హిందూ మతంలో అనాదిగా వస్తున్నా కుల వ్యవస్థ వలన, వివక్షకు గురియైన వర్గాలను మభ్యపెట్టి, ఇటు ఇస్లాం లేదా చిరుష్టియానిటీ అలంటి వివక్ష ఉండదని చెప్పి, మాత మార్పిడికి ప్రోత్సహించడం జరిగింది. కుల వ్యవస్థ, కుల వివక్ష లేని మతాలలో మరీనా వారికి అందుకొరకే రాజ్యాంగంలో రిజర్వేషన్లకు అవకాశం ఇవ్వలేదు. ఒకసారి హిందూ ధర్మం వడి మతాంతరం చేసుకున్నవారు SC, ST, BC హక్కులు కోల్పోతారు – ఇది రాజ్యాంగ పరంగా స్పష్టంగా ఉంది.



## ఇండియాలో మైనారిటీలు ఎవరు? వాళ్ల హక్కులు ఏమిటి?

- Article 29 & 30 – మైనారిటీలకు తమ మతపరమైన హక్కులు, విద్యా సంస్థలు ఏర్పాటుకు
- Article 15(5)– మైనారిటీలకు విద్యా రంగంలో ప్రత్యేక అవకాశం.
- Article 16(1) – ఉద్యోగాల్లో సమాన హక్కులు, కానీ మతం ఆధారంగా రిజర్వేషన్లు అనుమతించదు. భారత దేశంలో, మైనారిటీలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తూ అనే చట్టాలు అమలులో ఉన్నాయి.

### మత ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధమా?

- సుప్రీం కోర్టు తీర్పులు:సామాజిక రిజర్వేషన్లు మైనారిటీలకు వర్తించగలవా?
- 1. ఇందిరా సాహ్నీ కేసు (1992) రిజర్వేషన్లు సామాజిక & విద్యా వెనుకబాటుతనాన్ని ఆధారంగా తీసుకోవాలి, మతాన్ని కాదు.
- 2. ఆంధ్రప్రదేశ్ ముస్లిం కోటా రద్దు (2004) మతాన్ని ఆధారంగా చేసుకుని రిజర్వేషన్లు ఇవ్వడంరాజ్యాంగ విరుద్ధమని తీర్పు.
- 3. EWS కోటా (2022)– మతాన్ని ఆధారంగా కాకుండా, ఆర్థిక స్థితిని ఆధారంగా తీసుకోవచ్చు.
- మతపరమైన రిజర్వేషన్స్ రాజ్యాంగ విరుద్ధమని ఇప్పటికే అనేక మార్లు సుప్రీమ్ కోర్ట్ తేటతెల్లం చేసింది
- SC/ST/OBC రిజర్వేషన్లు కుల వివక్షను సరిదిద్దడానికే ప్రవేశపెట్టబడ్డాయి.
- ముస్లింలు మరియు క్రైస్తవులు తమ మతాల్లో కులవ్యవస్థ లేదని ఉద్ఘాటిస్తారు.
- ఖురాన్లోని ఒక శ్లోకం దీనికి సరైన సమాధానం ఇస్తుంది:

***సూరా అన్-నిసా (4:1) - అందరూ ఒకే మూలం నుండి ఉద్భవించారు***

***"యా అయ్యుహన్నాను ఇత్తాకు రబ్బకుముల్లధీ ఖలఖకుమ్ మిన్ నఫ్సిన్ వాహిదతిన్."***

***"ఓ మనుష్యులారా! మిమ్మల్ని సృష్టించిన మీ ప్రభువు పట్ల భయభక్తులు కలిగి ఉండండి. మీరంతా ఒకే మూలం నుంచి సృష్టించబడ్డారు." హామీ.***

***అర్థం: ఖురాన్ ప్రకారం అందరూ సమానమే. అయితే, ముస్లింలు మతంలో కులవ్యవస్థ లేదని చెబుతూనే, రిజర్వేషన్ల కోసం కుల వివక్షను ఉపయోగించుకోవడం తార్కికంగా, రాజ్యాంగపరంగా, ధార్మికంగా సరైనదేనా?***

## తెలంగాణలో ముస్లింలకు ఇప్పటికే ఎన్నో రిజర్వేషన్లు ఉన్నాయా?

చాల మందికి తెలియని అంశం ఏమిటంటే, ఇప్పటికే ముస్లిమ్స్ వివిధ క్యాటగిరీల కింద దాదాపు 24 % రిజర్వేషన్స్ కింద అర్హులుగా ఉన్నారు.

ముస్లింలకు తెలంగాణలో లభిస్తున్న రిజర్వేషన్లు:

BC-E 3 4%

BC-B 5. 10%

EWS 10

మొత్తం: 24 % వరకు రిజర్వేషన్లు!

- కుల గణన కాంగ్రెస్ అసలు రాజకీయ అజెండా ఏంటి?

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయ్యింది కాబట్టి, తమ వేలుతో తమ కండ్లు పొడుచుకునే విదంగా, బీసీలను మోసం చేయటానికి ఒక శకుని రాజకీయ కుట్రకు తెరలేపింది.

- 1. బీసీ జనాభా 52%–54% ఉన్నా, దాన్ని 46%కి తగ్గించి చూపించి, బీసీల హక్కులు తగ్గించటం.
- 2. "ముస్లిం BC అనే కొత్త కాన్సెప్ట్ తెచ్చి, మతాన్ని బలహీనపరచడం.
- 3. హిందూ BC& ముస్లిం BCలతో ఒక బిల్లు తయారు చేసి పార్లమెంటుకు పంపి, బీజేపీ తిరస్కరించిన తర్వాత డ్రామా ఆడడం.
- 4. చివరికి బీసీలను, ముస్లింలను ఇద్దరినీ మోసం చేసి ఓటు బ్యాంకును వాడుకోవడం.
- 5. తిప్పుకోవడం. కేంద్రం ముస్లింలకు రిజర్వేషన్లు పూర్తిగా రద్దు చేసేలా ప్రేరేపించి, ముస్లింల ఓట్లను కాంగ్రెస్ వైపు

## తెలంగాణ కుల గణన - నిజమైన గణనా? లేక కాంగ్రెస్ రాజకీయ కుట్రనా ?

తెలంగాణాలో ఒక సామెత ఉంది. రెంటికి చెడ్డ రేవడి అన్ని. కానీ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అన్నిటికి చెడ్డది కాబట్టి, ఒక డివెర్సన్ రాజకీయంలో భాగంగా చేసే రాజకీయ కుట్ర మాత్రమే. ఒక వేళా నిజంగా వారి మేనిఫెస్టో ప్రకారం చిత్తశుద్ధి ఉంట, సంకేతంగా, శాస్త్రీయ పద్దతిథిలో చేసి ఇచ్చిన వాగ్దానం నిలపెట్టుకునేవారు. కొండా నాలుకకు మందు వేస్తే, ఉన్న నాలుక ఆడినట్లు, ముస్లిమ్స్ ఉన్నవి కూడా పొయ్యేటట్లు కాంగ్రెస్ కపట నాటకం ఆడుతుంది.



డాక్టర్ బూర నర్సయ్య గౌడ్
మాజీ పార్లమెంటు సభ్యులు.
బీజేపీ జాతీయ నాయకులు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



# బ్యాటింగ్ ధీమా.. బౌలింగ్ బెంగ..

## నేటి నుంచే మన ఆట!

**గత వన్డే ప్రపంచకప్ తర్వాత టీమ్ఇండియా టెస్టులు, టీ20లకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఫలితంగా పొట్టి కప్‌ను అలవోకగా సొంతం చేసుకుంది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగేందుకు సిద్ధమైంది. ఈనెల 20 నుంచి మన మ్యాచ్‌లు మొదలవుతున్నాయి. మరి ఈ టోర్నీకి భారత్ తన అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకుందా? ఇది ఛాంపియన్స్ ట్రోఫీ విన్నింగ్ టీమేనా?**



### బ్యాటింగ్ బాధే లేదు!

రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు అప్రతిహతంగా చేరిన సంగతి తెలిసిందే. అహ్మదాబాద్‌లో తుది పోరు మినహా ఆ టోర్నీలో వరుసగా పది మ్యాచుల్లో టీమ్ఇండియా గెలిచింది. అయితే ఆ తర్వాత టెస్టులు, టీ20లు ఎక్కువగా ఆడింది. రోహిత్, విరాట్ కోహ్లీ తిరిగి ఫామ్‌లోకి రావడం ఛాంపియన్స్ ట్రోఫీ కి ముందు భారత్‌కు చాలా పెద్ద గుడ్ న్యూస్. ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో హిట్ మ్యాన్ సెంచరీ కొట్టగా.. విరాట్ కోహ్లీ మూడో మ్యాచ్‌లో అర్ధశతకం చేశాడు. అటు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా నిలకడగా సత్తా చూపించాడు. శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహల్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య కూడా మంచి టచ్‌లోకి వచ్చారు.

ఇంగ్లండ్‌తో సిరీస్ ముందువరకు మిడిలార్డర్‌లో ఎవరు భరోసా ఇస్తారనే దానికి సరైన సమాధానం వచ్చింది. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ సాధికారికంగా పరుగులు రాబట్టడం మనం చూశాం. ఇక అక్షర్ పటేల్ కూడా ప్రమోషన్‌తో ఐదో స్థానంలో ముందుకొచ్చాడు. అక్కడా అదరగొట్టాడు. కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో వచ్చి కాస్త ఇబ్బందిపడినా.. అప్పటికే జట్టు విజయం ఖరారవడంతో పెద్దగా ప్రభావం చూపించలేదు. మళ్లీ ఐదో స్థానంలోకి వచ్చి అతడు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. గంభీర్ మాత్రం తాను లెఫ్ట్ – రైట్ కాంబినేషన్ వైపే ఉంటానని స్పష్టంచేసినట్లు వార్తలు వచ్చాయి. లోయర్ ఆర్డర్‌లో ఎలానూ హార్దిక్, రవీంద్ర జడేజాతో బ్యాటింగ్ లైనప్ దుర్భేద్యంగా మారింది. ఈ లెక్కన బ్యాటింగ్ విషయంలో ఎలాంటి డౌటూ అక్కర్లేదు.

ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట పెద్ద షాక్ తగిలింది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లేకుండానే భారత్ బరిలోకి దిగాల్సిన పరిస్థితి ఎదురైంది. గత ఆస్ట్రేలియా పర్యటన చివర్లో వెన్నునొప్పి కారణంగా తీవ్రంగా ఇబ్బందిపడటమే దీనికి కారణం. అప్పట్నుంచి విశ్రాంతి తీసుకున్నప్పటికీ.. బౌలింగ్ వేసేంత ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. అతడి విషయంలో రిస్క్ తీసుకోని మేనేజ్‌మెంట్ అతడిని తప్పించి యువ పేసర్ హర్షిత్ రాణా ను తీసుకుంది. ఇంగ్లండ్ పైనే వన్డే అరంగేట్రం చేసిన హర్షిత్ నాణ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఇక దుబాయ్ పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందనే అంచనాతో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇచ్చింది. ఆడిన ఒక వన్డేలో గొప్ప ప్రభావం చూపించకపోయినా అతడిపై మాత్రం మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. జట్టులో ఉన్న ఏకైక సీనియర్ పేసర్ మహ్మద్ షమీ గాయం నుంచి కోలుకొని ఇటీవల జట్టులోకి వచ్చాడు. అయితే ఇంకా అంత ప్రభావవంతంగా కనిపించడం లేదు. ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్‌లో ఆడి ఫర్వాలేదనిపించాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో అనే భయం అభిమానుల్లో మొదలైంది. ఇంత పెద్ద టోర్నీలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా లాంటి ఇద్దరు అనుభవలేమి పేసర్లతో బరిలోకి దిగడం ఇబ్బందికరమే. ఇక రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి రూపంలో ఐదుగురు స్పిన్నర్లు ఎందుకు అనే ప్రశ్న ఎలాగూ ఉంది. ఒకరిని తగ్గించి మహ్మద్ సిరాజ్‌ను తీసుకెళ్లాల్సింది అనే వాదనలూ వినిపిస్తున్నాయి. అక్కడి మైదానాలకు తగ్గట్టుగా అదనపు పేసర్ ఉంటే బెటర్ అనేది విశ్లేషకుల మాట. ఈ లెక్కన బౌలింగ్ విభాగం విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నట్లే.

### గంభీర్‌కి తొలి టోర్నీ..

భారత క్రికెట్ జట్టుకు గౌతమ్ గంభీర్ కోచ్ అయ్యాక.. జరుగుతున్న తొలి ఐసీసీ టోర్నీ ఇది. ఇప్పటివరకు జరిగిన ద్వైపాక్షిక సిరీసుల్లో అతడి కోచింగ్‌లో వచ్చిన కొన్ని ఓటములు అభిమానుల్ని కాస్త కలవరపెట్టినా.. ఐసీసీ టోర్నీలో ఇబ్బందికర ఫలితం వస్తే ప్రశ్నించే నోళ్లు, ఎత్తి చూపే వేళ్లు పెరుగుతాయి. కాబట్టి గంభీర్ కూడా ఈ విషయంలో సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తుంటాడు. ఇలాంటి సవాళ్లు గంభీర్‌కి చాలా ఇష్టం కూడానూ.



# టీపీఎల్ నిర్వహణకు ఎస్ఆర్‌హెచ్ సహకారం

- రాష్ట్రంలో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటు
- ఉప్పల్ స్టేడియంలో మల్టీ లెవల్ పార్కింగ్‌కు కసరత్తు
- ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణపై సమన్వయ సమావేశం
- టిక్కెట్లు పారదర్శకంగా విక్రయించాలని సూచించిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు
- వచ్చే నెల 2న ఐపీఎల్ ఏర్పాట్లపై ఉప్పల్ స్టేడియం పరిశీలన

**హైదరాబాద్ స్పోర్ట్స్:** తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) నిర్వహించేందుకు సహకారం అందించాలని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టు యాజమాన్యాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు కోరారు. బుధవారం ఉప్పల్ స్టేడియంలో ఎస్ఆర్‌హెచ్ జట్టు యాజమాన్యంతో జరిగిన సమన్వయ సమావేశంలో జగన్‌మోహన్ రావు, ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, సంయుక్త కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా రాష్ట్రంలో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎస్ఆర్‌హెచ్‌కు జగన్‌మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. అలాగే ఐపీఎల్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉప్పల్‌లో మల్టీలెవల్ పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఎస్ఆర్‌హెచ్ నుంచి సహకారం కావాలని కోరారు. టీపీఎల్ నిర్వహణ, రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి కార్యక్రమాలకు తమ వైపు నుంచి సంపూర్ణ సహకారమందిస్తామని ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఉప్పల్‌లో మల్టీలెవల్ పార్కింగ్ నిర్మాణంపై అంచనాలు రూపొందిస్తే వచ్చే ఏడాది పనులు ప్రారంభించేందుకు తమ వంతు సహాయం అందిస్తామని ఎస్ఆర్‌హెచ్ బృందం తెలిపింది. ఇక ఐపీఎల్ టిక్కెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో తినుబండారాలను, శీతల పానియాలను సాధారణ రేట్లకే అమ్మాలని ఎస్ఆర్‌హెచ్ బృందానికి జగన్‌మోహన్ రావు సూచించారు. వచ్చే నెల 2న హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు-ఎస్ఆర్‌హెచ్ బృందం సంయుక్తంగా ఐపీఎల్ ఏర్పాట్లపై స్టేడియం మొత్తాన్ని పరిశీలించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఆర్‌హెచ్ నుంచి సీఈఓ షణ్ముగం, డైరెక్టర్ కిరణ్, జీఎం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# పాక్ గడ్డపై ఎగిరిన భారత జెండా!

శత్రు దేశం పాకిస్థాన్ గడ్డపై ఎట్టకేలకు భారత మువ్వెన్నల పతాకం రెపరెపలాడింది. కరాచీ స్టేడియం వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఘనంగా ప్రారంభమైంది. ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ సందర్భంగా కరాచీ స్టేడియం పైకప్పుపై ఈ టోర్నీలో బరిలోకి దిగిన 8 దేశాల జెండాలను ఎగరవేసారు. అయితే రెండు రోజుల క్రితం జెండా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. కరాచీ, లాహోర్ మైదానాల్లో భారత్ జెండాను పీసీబీ ఎగరవేయలేదు. మిగతా ఏడు జట్ల జెండాలను ఎగరవేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై భారత అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పీసీబీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్ తన నీచ బుద్ధిని బయటపెట్టుకుందని మండిపడ్డారు. ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించకపోవడంతోనే పీసీబీ జెండాను ఎగరవేయలేదని ఆ దేశ నెటిజన్లు, జర్నలిస్ట్‌లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పీసీబీ కూడా స్పందించింది. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్థాన్‌కు భారత్ రావట్లేదు. కరాచీ, రావల్పిండి, లాహోర్ స్టేడియాల్లో మ్యాచ్‌లు ఆడుతున్న జట్ల జెండాలను మాత్రమే ఎగరవేశాం. భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. బంగ్లాదేశ్ కూడా ఇంకా పాకిస్థాన్‌కు రాలేదు. ఆ జట్టు తమ తొలి మ్యాచ్‌ను భారత్‌తో ఆడనుంది. కాబట్టి భారత్, బంగ్లాదేశ్ జెండాలను ఇంకా ఎగరవేయలేదు. పాకిస్థాన్‌కు వచ్చిన మిగతా జట్ల జాతీయ పతకాలను మాత్రమే ఎగరవేసాం. ఈ జెండాల గురించి పీసీబీ అధికారికంగా స్పందించాల్సిన అవసరం లేదు.'అని ఆ బోర్డు వర్గాలు మీడియాకు తెలిపాయి. ఈ వ్యవహారంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. టోర్నీలో భాగమయ్యే అన్ని దేశాల జెండాలను ఎగరవేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా భారత జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. ఇక తొలి మ్యాచ్ సందర్భంగా భారత జెండాను ఎగరవేసి ఈ వివాదానికి పీసీబీ ముగింపు పలికింది. ప్రస్తుతం కరాచీ స్టేడియం ఎగురుతున్న భారత జెండా వీడియో, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆటగాళ్ల భద్రతను కారణంగా చూపిస్తూ పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే. దాంతో ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేలా పీసీబీని ఐసీసీ ఒప్పించింది. ఇందుకుగానూ బీసీసీఐ-పీసీబీల మధ్య ఓ ఒప్పందం జరిగింది. భారత్ వేదికగా జరిగే ఐసీసీ టోర్నీల్లోనూ తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని పీసీబీ కోరగా.. అందుకు బీసీసీఐ అంగీకరించింది.

# బంగ్లాపై ఆ ఆధిపత్యం కొనసాగేనా..?




ఛాంపియన్స్ ట్రోఫీ సమరానికి టీమ్ఇండియా సిద్ధమైంది. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి రెట్టించిన ఉత్సాహంతో ఈ మెగా టోర్నీలోకి రోహిత్ సేన అడుగుపెడుతోంది. మొదటి మ్యాచ్‌లో భారతే ఫేవరేట్ అయినప్పటికీ.. ప్రత్యర్థి బంగ్లాను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. సెమీస్‌కు చేరాలంటే ప్రతి మ్యాచ్ కీలకమే.

### రో-కో మరోసారి చెలరేగితే..

గత కొంతకాలంగా పేలవ ప్రదర్శనతో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న సారథి రోహిత్ శర్మ ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో సెంచరీతో చెలరేగిన విషయం తెలిసిందే. మరోవైపు స్టార్ బ్యాటర్ కోహ్లీ కూడా పుంజుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వీరు తిరిగి తమ ఫామ్‌నందుకోవడం టీమ్ఇండియాకు శుభపరిణామం. మరోవైపు బంగ్లా అంటే చెలరేగి ఆడే వీరిద్దరూ మరోసారి రాణిస్తే.. భారత్‌కు తిరుగుండదు. గత 2017 ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్‌లో బంగ్లాపై రోహిత్-కోహ్లీల ప్రదర్శనను ఎవ్వరూ మరిచిపోలేరు. ఆ మ్యాచ్‌లో రోహిత్ 123 పరుగులతో చెలరేగగా.. కోహ్లీ 96 పరుగులు చేశాడు. దీంతో 9 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. మరోసారి వీరిద్దరూ బంగ్లాపై అలాంటి ప్రదర్శన చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. వీరితోపాటే శుభ్‌మన్ గిల్ రాణిస్తే భారత్‌కు భారీ స్కోరు ఖాయమే.

### జట్టు కూర్పు ఎలా..?

ఐదుగురు స్పిన్నర్లు జట్టులో ఉన్న నేపథ్యంలో తుది జట్టులో ఎవరిని ఆడిస్తారనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు స్టార్ పేసర్ బుమ్రా లేని లోటుని షమీ నేతృత్వంలోని పేస్ దళం తీర్చాల్సి ఉంటుంది. ప్రత్యర్థిని కట్టడి చేయడానికి సారథి రోహిత్ శర్మ, కోచ్ గంభీర్ ఎలాంటి వ్యూహాలతో వస్తారో చూడాలి. మరోవైపు ప్రత్యర్థి బంగ్లా మహ్మదుల్లా, మిరాజ్, ముస్తాఫిజుర్ లాంటి స్టార్లపై ఆశలు పెట్టుకుంది. ఈ ట్రోఫీలో బంగ్లాపై పెద్దగా అంచనాలు లేనప్పటికీ.. తనదైన రోజున ఎంతటి ప్రత్యర్థికైనా సవాల్ విసిరే సత్తా ఆ జట్టుకుంది. ఇక వన్డే ఫార్మాట్‌లో బంగ్లాపై భారత్‌దే పూర్తి ఆధిపత్యం.

# ఛాంపియన్స్ ట్రోఫీ..
## న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్ చిత్తు



**ఇస్లామాబాద్:** ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్ ఓటమిపాలైంది. పాక్‌పై కివీస్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 320 పరుగులు చేసింది. విల్ యంగ్ (107, 113 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్), టామ్ లేథమ్ (118, 104 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతకాలతో విరుచుకుపడ్డారు. గ్లెన్ ఫిలిప్స్ (61, 39 బంతుల్లో 3 ఫోర్లు, 4 ఫోర్లు) దూకుడుగా ఆడి అర్ధ శతకం బాదాడు. పాక్ బౌలర్లలో నసీమ్ షా 2, హారిస్ రవూఫ్ 2, అబ్రార్ అహ్మద్ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం 321 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 47.2 ఓవర్లలో 260 పరుగులకు ఆలౌటైంది. పాక్ బ్యాటర్లలో ఖుష్‌దిల్ (69, 49 బంతుల్లో), బాబర్ అజామ్ (64బీ 90 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), సల్మాన్ అఘా (42, 28 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే పోరాడారు. సౌద్ షకీల్ (6), మహ్మద్ రిజ్వాన్ (3), తయ్యబ్ తాహిర్ (1) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. కివీస్ బౌలర్లలో విలియం ఓరోర్క్ 3, మిచెల్ శాంట్నర్ 3, మ్యాట్ హెన్రీ 2, మైఖేల్ బ్రాస్‌వెల్, నాథన్ స్మిత్ చెరో వికెట్ తీశారు.

# ఐసీసీ ర్యాంకుల్లో శుభ్‌మన్ గిల్ హవా



ఐసీసీ తాజా వన్డే ర్యాకింగ్స్?లో టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ సత్తా చాటాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో అదరగొట్టిన ఈ స్టార్ క్రికెటర్ తొలిసారి కెరీర్?లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్?లో ఒక స్థానం మెరుగుపర్చుకొని 796 రేటింగ్స్?తో టాప్?లో కొనసాగుతున్నాడు. కొంత కాలంగా అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ ఆజమ్ (773 రేటింగ్స్) రెండో ప్లేస్?కు పడిపోయాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (761 రేటింగ్స్) మూడో స్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ (727 రేటింగ్స్) 6వ ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఇదిలా ఉండగా, వన్డేల్లో గిల్ టాప్ బ్యాటర్‌గా నిలవడం ఇది రెండోసారి. అంతకుముందు 2023లో వన్డే ప్రపంచకప్ జరుగుతున్న సమయంలోనూ బాబర్‌ను దాటి గిల్ నంబర్ వన్ పొజిషన్?కు దూసుకెళ్లాడు. రీసెంట్?గా భారత్?లో జరిగిన ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ అదరగొట్టి రికార్డుకెక్కాడు. మూడు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, అలాగే రెండు హాఫ్? సెంచరీలు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును అందుకున్నాడు. ఇదిలా ఉండగా, బౌలర్ల ర్యాంకింగ్స్?లో శ్రీలంక స్టార్ ప్లేయర్ మహీశ్ తీక్షణ నంబర్ వన్ పొజిషన్?కు చేరుకున్నాడు. అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను దాటి అతడు ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. నమీబియా ప్లేయర్ బెర్నార్డ్ స్కోల్జ్ మూడో స్థానాన్ని సాధించగా, టీమ్ఇండియా బౌలర్? కుల్‌దీప్ యాదవ్ నాలుగో స్థానానికి చేరుకన్నాడు. రీసెంట్?గా గిల్? కెరీర్?లో ఇది తనకు 50వ వన్డే మ్యాచ్?ను ఆడాడు. ఈ క్రమంలో భారత్ తరఫున 50వ వన్డేలో సెంచరీ సాధించిన తొలి బ్యాటర్?గా రికార్డుకెక్కాడు.గిల్ కన్నా ముందు ఏ భారత ఆటగాడు కూడా 50వ మ్యాచ్?లో శతకం బాదలేదు. 50 మ్యాచ్?ల్లోనే గిల్ 2500 పరుగుల మార్క్? దాటాడు. ఈ క్రమంలో వన్డేల్లో అత్యధిక వేగంగా ఈ మైలురాయి అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఇదివరకు ఈ రికార్డ్ సౌతాఫ్రికా బ్యాటర్ హాషీమ్ ఆమ్లా (51 మ్యాచ్?ల్లో) పేరిట ఉంది. తాజా మ్యాచ్?తో గిల్ ఆ రికార్డ్? బద్దలు కొట్టాడు. గిల్ వన్డేల్లో ఇప్పటివరకు 2587 పరుగులు చేశాడు.

# నెట్ బౌలర్ తో రోహిత్ సరదా చిట్ చాట్



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్ వెళ్లిన టీమిండియా ఆటగాళ్లు అక్కడ విపరీతంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. దాదాపుగా అందరు ప్లేయర్ల కఠోర శిక్షణ తీసుకుంటున్నారు. తాజాగా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్, శుభమాన్ గిల్, హార్దిక్ పాండ్యా తదితరులు తమ బ్యాటింగ్ కు పదును పెడుతున్నారు. ఇక నెట్ సెషన్ లో స్థానిక బౌలర్ అహ్మద్ ను రోహిత్ ప్రశంసించాడు. లెఫ్టార్మ్ పేసరైన అహ్మద్ పదే పదే యార్కర్లు విసురుతూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశాడు. షాహిన్ షా అఫ్రిది, ట్రెంట్ బౌల్ట్ ను పోలి ఉండే అతని యాక్షన్ లో యార్కర్లను చూసి రోహిత్ ముచ్చట పడ్డాడు. ట్రైనింగ్ సెషన్ ముగిశాక అతనితో సరదాగా చిట్ చాట్ చేశాడు. ట్రైనింగ్ లోనే తమ కాళ్లు విరగ్గొడతావా..? అని చమత్కారంగా మాట్లాడాడు. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో పోస్టు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడోసారి నెగ్గాలని భారత్ పట్టుదలగా ఉంది. 2002, 2013లో టోర్నీని నెగ్గిన టీమిండియా, 2017లో రన్నరప్ గా నిలిచింది. దీంతో ఈసారి ఎలాగైనా టోర్నీని నెగ్గాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇక రెగ్యులర్ వికెట్ కీపర్ గా బరిలోకి దిగుతున్న కేఎల్ రాహుల్ తన హిట్టింగ్ జోరును పెంచాడు. భారీ షాట్లను ఆడుతూ ప్రాక్టీస్ లో కనిపించాడు. హార్దిక్ కూడా పలురకాల షాట్లను ప్రాక్టీస్ చేశాడు. ఇంగ్లాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో రెండు ఫిఫ్టీలు, ఒక సెంచరీతో రాణించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు పొందిన గిల్.. పుల్ షాట్లు ఆడుతూ కనిపించాడు. రోహిత్ తన ట్రేడ్ మార్కు పుల్ షాట్లు ఆడగా, కోహ్లీ.. బంతిని మిడిల్ చేయడంపై దృష్టి సారించాడు. పాకిస్థాన్ లో బుధవారం నుంచి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ తో పాక్ ఢీకొంటుంది. ఈనెల 19 నుంచి మార్చి 9 వరకు ఈ టోర్నీ జరుగుతుంది. బారత్ ఆడే మ్యాచ్ లు హైబ్రీడ్ పద్ధతిలో జరుగుతాయి. ఈనెల 20 బంగ్లాదేశ్, 23న చిరకాల ప్రత్యర్థి, ఆతిథ్య పాక్ , మార్చి 2న న్యూజిలాండ్ తో తలపడనుంది. భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ లోనే జరుగుతాయి. గ్రూపు-ఎలో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ గ్రూపులో భారత్ తో పాటు పాక్, బంగ్లా, కివీస్ ఉన్నాయి. గ్రూపులో టాప్-2లో నిలిచిన జట్లు నేరుగా సెమీస్ కు చేరుతాయి.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986